సూర్య
ఆదివారం
19 నవంబర్ 2023
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు



# మాదకద్రవ్యాలు..... భవిష్యత్తును నాశనం చేస్తాయి.



**ముత్తుకూరు నవంబర్ 18( మేజర్ న్యూస్)** మాదక ద్రవ్యాలు వినియోగం భవిష్యత్తును నాశనం చేస్తాయి అని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిఐ బాలకృష్ణ అన్నారు. శనివారం అధికారులు ఆదేశాల మేరకుమాదకద్రవ్యాల వినియోగం అనే అంశం పైన కృష్ణపట్నం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యువత చెడు మార్గంలో తమ ప్రాణాలకు ముప్పు తెచ్చుకుంటున్నట్లు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పేర్కొన్నారు. హైస్కూలు లో మాదక ద్రవ్యాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించి విద్యార్థుల చేత ఎటువంటి తప్పులు తాము చేయమనిచేసేవారిని క్షమించమని ప్రతిజ్ఞ చేయించారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ఫలితాలు వివరించారు. మాదక ద్రవ్యాలు కలిగి ఉన్న, రవాణా, అమ్మిన, కొనిన అటువంటి వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకొనుబడునని మాదక ద్రవ్యాల సమాచారం గురించి గవర్నమెంట్ టోల్ ఫ్రీ నెంబర్ 14500 కు సమాచారం ఇవ్వగలరని తెల్పడం జరిగింది. ఇటీవల కాలంలో భవిష్యత్తులో ఉన్నత స్థితికి ఎదగాల్సిన యువత చెడు స్నేహాల కారణంగా మాదకద్రవ్యాలకు బానిసలుగా మారి తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై విద్యార్థులు అవగాహన ద్వారా గ్రామములో ప్రజలకి స్కూల్ యువతలో చైతన్యం తీసుకురావాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. మాదకద్రవ్యాల బారిన పడి నష్టపోయిన ఉదంతాలను గణాంకాలతో వివరించారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి సంస్కారవంతులుగా ఎదిగి ఉన్నత స్థితికి వచ్చి తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల కీర్తి ప్రతిష్టలు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం సరళ ఉపాధ్యాయుల తదితరులు పాల్గొన్నారు

# చలివేంద్రంలో ఉచిత వైద్య శిబిరం.



**ముత్తుకూరు నవంబర్ 18 (మేజర్ న్యూస్)** అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా అదానీ ఫౌండేషన్ శనివారం ముత్తుకూరు పంచాయతీ పరిధిలోని చలివేంద్రం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది . ఈ వైద్య శిబిరానికి గ్రామస్తులు హాజరు కావడం జరిగింది . సాధారణ వైద్య నిపుణులు డాక్టర్ వైష్ణవ్, అపోలో ఫౌండేషన్ టోటల్ హెల్త్కి చెందిన డాక్టర్ ఎం. గాయత్రి, డెంటిస్ట్ డాక్టర్ కళ్యాణ్, హోమియోపతి డాక్టర్ ఎం. సురేష్లు చిన్నారులు, పురుషులు, మహిళలు సహా 102 మందికి పైగా రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదానీ ఫౌండేషన్కు చెందిన టి. రవీంద్ర వార్డ్ మెంబర్ వెంకటేష్ డాక్టర్ సి. హెచ్. రమేష్ బాబు మరియు షేక్ షాహుల్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి నిర్మాణానికి భూమి పూజ



**ఉదయగిరి మేజర్ న్యూస్.**సీతారాంపురం దుత్తలూరు మార్గంలో 364 కోట్లతో బిజీ జాతీయ రహదారి నిర్మాణానికి శనివారం కుర్రపల్లి గ్రామ సమీపంలో ఎం ఆర్ జి ఆర్ ఎండి ముత్యాల రామ గోవిందరెడ్డి డైరెక్టర్లు శ్రీనివాసులు రెడ్డి చంద్రమోహన్ రెడ్డిలతో కలిసి జాతీయ రహదారి నిర్మాణానికి భూమి పూజ చేపట్టారు అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ సీతారాంపురం ఉదయగిరి దుత్తలూరు మండలాల్లో భూసేకరణ పూర్తయింది అన్నారు జాతీయ రహదారి నిర్మాణంలో 75 ఎకరాల భూమి రైతులు నష్టపోతున్నారన్నారు ప్రభుత్వం నష్టపరిహారం త్వరలో అందజేస్తామని డి ఈ అనిల్ కుమార్ రెడ్డి ఏఈ సుమన్లు పేర్కొన్నారు భూమి కోల్పోయిన రైతులు బ్యాంకు పుస్తకాలను సంబంధిత తాసిల్దార్లకు అందజేయాలని సూచించారు ఏడాదిలోపు రహదారి నిర్మాణం పూర్తయ్యాలా చర్యలు చేపడతామన్నారు ఈ జాతీయ రహదారి నిర్మాణం పలు జాతీయ రహదారులకు అనుసంధానంతో మెట్ట ప్రాంత మండలాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ జి ఓబుల్ రెడ్డి జెసిఎస్ కన్వీనర్ కే కృష్ణారెడ్డి మాజీ జడ్పిటిసి గురువారెడ్డి పాముల రమణయ్య సర్పంచ్ గౌస్ మొయిద్దీన్ సొసైటీ అధ్యక్షులు కల్లూరు రమణారెడ్డి నాయకులు గానపంట శ్రీనివాసులు రెడ్డి యెస్దాని నారపరెడ్డి సోమిరెడ్డి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# క్రికెట్ పోటీల్లో భారత్ గెలుపొందాలని సముద్ర తీరంలో ప్రత్యేక పూజలు



**వాకాడు మేజర్ న్యూస్** ప్రపంచ కప్ క్రికెట్ పోటీలలో భారత్ %జం% ఆస్ట్రేలియా మధ్య జరగబోయే తుదిపోరుకు భారత క్రికెట్ అభిమానులు భారత జట్టు మద్దతుగా వాకాడు మండలం తూపిలిపాలెం లో పూజలు నిర్వహించడం జరిగింది.ఇందులో క్రికెట్ ప్లేయర్స్ అయినటువంటి తుపిలిపాలెం కెప్టెన్ అప్పంగారి జయపాల్ మరియు ప్లేయర్స్ విజయ్,బ్రమ్మయ్య, గణేష్ నాగ,కొండ, ఏడుకొండలు, వెంకటరమణ ,కమలహాసన్, వాకాడు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వి వెంకటరమణయ్య, చిన్న వెంకటేశ్వర్లు,నడుపు కాపు జయరామయ్య, గ్రామ పెద్దలు అయినటివంటి గిరి, కనకయ్య, నాగూరు, అమాసయ్య, మస్తానయ్య పాల్గొని, భారత జట్టుకు పూజలతో పాటు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# కోటలో ఘనంగా అయ్యప్ప స్వామి అంబలం పూజ మహొత్సవం

**కోట, మేజర్ న్యూస్** కోటలోని గాంధీ బొమ్మ సెంటర్ లో అయ్యప్ప శరణు గోషతో అయ్యప్ప స్వామి అంబలం పూజ నిర్వహించారు. గాంధీ బొమ్మ సెంటర్ వద్ద అరటి పండ్లు వ్యాపారి చంద్రయ్య కుమారుడు నీలి శివకుమార్ ఆధ్వర్యంలో శనివారం అయ్యప్ప స్వామి అంబలం పూజను గురుస్వాములు రవి స్వామి,శివ కోటారెడ్డి స్వాముల చేత వివిధ రకాల పుష్పాలంకరణలతో,రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో ఘనంగా నిర్వహించారు.ప్రత్యేక వేదికపైఅయ్యప్ప,గణపతి,సుబ్రమణ్య ఉత్తవ మూర్తులకు ప్రత్యేక పూజలనునిర్వహించారు.పంచామృత అభిషేకం నిర్వహించి అర్చన,అష్టోత్తర శతనావలి జరిపి పదునెట్టాంబడి ప్రత్యేక పూజలను నిర్వహించిన గురుస్వాములు ఉన్న అయ్యప్ప స్వాములచే కర్పూర హరతులను అందించారు.ఈ సందర్భంగా మాలాధారణలో ఉన్న అయ్యప్ప స్వాములు చేసిన భజనలతో ఆ ప్రాంతమంతా అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మారుమోగిపోయింది. తదుపరి అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కోట మండలంలోని అయ్యప్ప స్వామి మాలధారణలో ఉన్న భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్రహ్మోపదేశం శిక్షణ తరగతులు



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులోని శ్రీ వేద వ్యాస వశిష్ట పిరమిడ్ ధ్యాన మహాశక్తి పిరమిడ్ నందు ఈనెల 26 27వ తేదీ నందు బిక్షమయ్య గురూజీ చే అద్భుతమైన బ్రహ్మో పదేశం కార్యక్రమంలుజరుగుతాయని వింజమూర్ పిరమిడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు మండలంలోని శంఖవరం ఎర్రబల్లి గుండె మడగల నంది గుంట గ్రామాల్లో కరపత్రాలతో ప్రచారం చేసి అందరికీ విన్నవించారు గ్రామంలో గ్రామస్తులను దేవాలయం వద్ద కూర్చొని పెట్టి జ్ఞాన సాధన చేయించారు ప్రతి ఆదివారం వింజమూరులోని గ్యాన చిత్రం నందు ఉచితంగా జ్ఞానం జ్ఞాన ప్రసాదం ఉంటాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో జానకిరామ్ రెడ్డి మాచర్ల శ్రీనివాస్ చారి గ్రామస్తులు ఉన్నారు

## నేడే మండల యూటీఎఫ్ కౌన్సిల్ సమావేశం

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండల యూటీఎఫ్ కౌన్సిల్ సమావేశం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటలకు నిర్వహింపబడుతుందని యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తెలిపారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర జిల్లా నాయకులు హాజరవుతారని అదేవిధంగా ఉపాధ్యాయ సమస్యలు విద్యారంగ పరిణామాలు చర్చిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుని తొలి పలుకులు కార్యదర్శిని నివేదిక ఆర్థిక నివేదిక నివేద కాలపై చర్చ అతిథుల ఉపన్యాసాలు సన్మానాలు మరియు నూతన కమిటీ ఎన్నిక నిర్వహించబడుతుందని వారు తెలిపారు కావున ఈ కార్యక్రమానికి మండలంలోని యుటిఎఫ్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుకున్నారు

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**వింజమూరు మేజర్ న్యూస్** గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వింజమూరులోని శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు పలు అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు గ్రంథాలయాధికారి జ్యోతి కొండయ్య ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మాలకొండయ్య ఈ పోటీ పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా జ్యోతి కొండయ్య మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాల ద్వారా ఎనలేని జ్ఞానాన్ని సంపాదించుకొని భవిష్యత్తును బంగారు మయం చేసుకోవాలన్నారు అదేవిధంగా గ్రంథాలయాలు సరస్వతీ నిలయాలుగా ఉన్నాయని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకుని తమ విజ్ఞానాన్ని పెంచుకోవాలని తెలిపారు విద్యార్థులు పలు పోటీ పరీక్షలలో విజయాన్ని సాధించేందుకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు మేధావులు అయినటువంటి వారు గ్రంథాలయాలోని గ్రంథాలజ్ఞానాన్ని అందుకొని ఉన్నత శిఖరాలకు వెళ్లారన్నారు ప్రస్తుతం జరిగిన ఈ వ్యాసరచన పోటీలలో విజేతలైన విద్యార్థులకు ప్రసన్న ద్వితీయ తృతీయ బహుమతులను అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు

## చుంచులూరులో అయ్యప్ప స్వామి పడిపూజ

**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలంలోని చుంచులూరు గ్రామంలో శుక్రవారం రాత్రి అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని యలగాల మహేష్ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి గురుస్వాములు పలు గ్రామాల నుంచి వందమందికి పైగా అయ్యప్ప మాలదారులు హాజరై భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు, భజనలు నిర్వహించారు.

## అయ్యప్ప స్వామి భజన కార్యక్రమానికి హాజరైన కావ్య క్రిష్ణారెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో పట్టణంలోని 39వ వార్డులో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు నివాసంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి భజన కార్యక్రమానికి ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి శనివారం హాజరయ్యారు. అనంతరం కావ్య కృష్ణారెడ్డి అయ్యప్ప స్వామి భక్తుల ఆశీర్వాదాలు అందుకున్నారు. అయ్యప్ప స్వాముల, తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అయ్యప్ప స్వామి భక్తులకు మరియు ప్రజలందరికీ అయ్యప్ప స్వామి దీవెనలు, ఆశీర్వాదాలు ఉండాలని కోరుకున్నారు.

## అయ్యప్ప స్వామి భజన కార్యక్రమానికి హాజరైన మాలేపాటి



**కావలి మేజన్ న్యూస్:** కావలి పట్టణంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు పిలుపు మేరకు శనివారం 39వ వార్డులోని వారి స్వగృహం నందు జరిగినటువంటి అయ్యప్ప స్వాముల పూజ కార్యక్రమానికి కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, అయ్యప్ప స్వాముల ఆశీర్వాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి వెంట కావలి పట్టణ మరియు రూరల్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో ఉన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన ఉంది: ఎమ్మెల్యే రామిరెడ్డి



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో శనివారం స్థానిక మున్సిపల్ వార్డు 12 లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని లాంఛనంగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి 12వ వార్డు నాయకులు కలిసి ప్రారంభించారు. అనంతరం అక్కడ ప్రజలు ఎమ్మెల్యే రామిరెడ్డికి మహిళలు హారతులు పట్టారు. ప్రతి గృహానికి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు కొనసాగించాలంటే రాబోయే 2024 ఎన్నికల్లో మరలా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించాలని ఆయన తెలిపారు. ఇప్పటికే ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు చెప్పిన వాటికంటే కూడా ఎక్కువ అమలు చేశారని. అభివృద్ధికి కేరాఫ్ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు జేమ్స్, అక్కిలిగుంట మాల్యాద్రి ,అమర యాదగిరి, గంధం ప్రసన్నాంజనేయులు, వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎక్కడ కోరితే..అక్కడ ఆలయాల నిర్మాణం..



## మంత్రి కాకాణి..

**పొదలకూరు మేజర్ న్యూస్..**సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు ఎక్కడ కోరితే అక్కడ ఆలయాల నిర్మాణం చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు మండలం వరదాపురం గ్రామంలో టీటీడీ నిధులతో నూతనంగా నిర్మించిన వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో శనివారం విగ్రహ ప్రతిష్ట , మహా కుంభాభిషేక మహొత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకాణి స్వామి వారికి జరిగిన వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన కాకాణి కి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం కాకాణి మాట్లాడుతూ సమరత సేవా ఫౌండేషన్ నిబద్ధతతో కూడిన సంస్థ అని కొనియాడారు. ఈ ఆలయానికి ప్రహరీ కూడా నిర్మించినట్లు చెప్పారు. ఆలయ నిర్మాణం పూర్తి చేసుకోవడం గ్రామస్తుల అదృష్టమని పేర్కొన్నారు. మడమనూరు గ్రామానికి చెందిన కలిచేటి బీమా శంకర్ శర్మ, తాటిపర్తి కి చెందిన చింతలపల్లి మురళి శర్మలు పూజా కార్యక్రమాలను జరిపించారు. ఈ కార్యక్రమంలో సమరత సేవా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరి విష్ణు, వరదాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ బకాయిల పేరుతో వినియోగదారుల సొమ్మును కాజేస్తున్న ఆన్ లైన్ ముఠాలు

**మా సంస్థ నుండి మీ సర్వీసు డిస్ కనెక్షన్ చేస్తామని ఏటువంటి ఫోన్ కాల్ రాదు...వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి**

**మా సంస్థ కు సంబంధించిన ఏపి ఎస్పీడిసియల్ యాప్ లో కానీ, ఫోన్ పే,గూగుల్ పే వంటి ఖచ్చితమైన యాప్స్ లోనే బిల్లులు చెల్లించండి**

**వి.విజయన్ ఎస్.ఈ.**



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** విద్యుత్ భవన్ లో సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ వి.విజయన్ గారు మాట్లాడుతూ కరెంటు బిల్లు బకాయిలు ఉన్నారంటూ ఎస్ఎంఎస్ పంపించి డబ్బులు దోచుకునే ఆన్ లైన్ ముఠాలు ఎక్కువయ్యాయని విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ శ్రీ వి.విజయన్ తెలిపారు. మా సంస్థ నుండి మీ సర్వీస్ డిస్ కనెక్షన్ చేస్తామ అని ఎటువంటి ఫోన్ కాల్ రావడం జరగదు, కావున వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలి. మీరు రకరకాల యాప్స్ లో డబ్బులు చెల్లించకుండా మా సంస్థ యాప్,ఫోన్ పే లేదా గూగుల్ పే లాంటి యాప్స్ లో చెల్లించండి.ఈ ఆన్లైన్ మోసాలు చేసేవారు ఎలా ఉన్నారంటే మొదట మనకు ఒక ఎస్ఎంఎస్ పంపుతారు మీ కరెంటు బిల్లు బకాయి ఉన్నారు కనుక మీ కరెంటు కట్ చేస్తున్నావు అని ఎస్ఎమ్ఎస్ పంపుతారు మీకు ఏమైనా సందేహాలు ఉంటే ఎలక్ట్రిసిటీ అధికారి కి ఫోన్ చేయండి అని ఒక నెంబర్ ఇస్తారు ఈ విధంగా మెసేజ్ వస్తుంది .మనం బిల్లు చెల్లించి ఉన్న ఇంకా చెల్లించకపోయినా ఎస్ఎంఎస్ చూస్తానే సహజంగా కొంచెం భయమేస్తుంది వెంటనే ఎస్ఎంఎస్ లో ఉన్న ఫోన్ నెంబర్ కు ఫోన్ చేస్తాం అవతల వ్యక్తి ఎలక్ట్రిసిటీ అధికారిగా పరిచయం చేసుకుంటారు మీరు భయపడాల్సిన పనిలేదు అని చెప్పి ఓ ఆన్ లైన్ లింక్ పంపిస్తున్నాను ఆ లింకు ద్వారా మీరు బిల్లు కట్టవచ్చని చాలా అభిమానంగా చెప్తాడు కరెంటు కట్ చేస్తారని భయంతో ఉన్న ప్రజలు ఆ లింకును క్లిక్ చేసి డబ్బులు చెల్లిస్తారు మనం డబ్బు పంపిన లింకు ద్వారా సైబర్ నేరగాళ్లు వెంటనే మన అకౌంట్ లోనే డబ్బులు ఖాళీ చేస్తున్నారు.డబ్బు కట్ అయిన తర్వాత మనకు బ్యాంకు నుంచి ఎస్ఎంఎస్ వచ్చినప్పుడు కానీ మనకు తెలిసే అవకాశం ఉండదు. తర్వాత బ్యాంకుకు పోయి ఫిర్యాదు చేసిన పోలీసులకు ఫిర్యాదు చేసిన ఏమి చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. తాజాగా ఈ తరహా ఎస్ఎంఎస్ రావడం మొదలైంది

ఈ తరహా మోసాలు ఎక్కువగా ఉన్నాయని వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. జిల్లాలోని అధికారులను కూడ అప్రమత్తం చేశామని అలాగే ప్రజలను చైతన్యపరిచేందుకు ఈ రోజు ఈ సమావేశం నిర్వహించడం జరిగింది అని తెలిపారు.

# అభివృద్ధికి చిరునామ వైసిపి ప్రభుత్వం

**- మాట ఇస్తే తప్పడుః ఎంఎల్‌సి బల్లి**

**- పెద్ద సంఖ్యలో పాల్గొనాలి**

**- నియోజకవర్గంలో మహర్ధశః ఎంఎల్‌ఏ వెలగపల్లి**




**గూడూరు, మేజర్‌న్యూస్**తెలుగుదేశం ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి ప్రతీకగా నిలిచిన పనులను చేపడుతూ ప్రజల స్థితి గతులు మారుస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే చెందుతుందని ఎంఎల్ఏ వెలగపల్లి వరప్రసాద్‌రావు పేర్కొన్నారు. శనివారం ఉదయం గూడూరులోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల కల నేడు నెరవేరుతుందన్నారు. సీఎం జగన్ ఈనెల 21వ తేదీన ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సూళ్లూరుపేటకు రానున్న నేపథ్యంలో పులికాట్ పూడికతీత పనులతోపాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయన్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో (రూ. 129కోట్లు) పులికాట్ పూడికతీత పనులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి అన్నిరకాల పర్యావరణ, అటవీశాఖ అనుమతులు ఇప్పటికే మంజూరు అయ్యినట్లు తెలిపారు. గూడూరు నియోజకవర్గంలోని 4మండలాల్లో తీరా ప్రాంతాలు ఉన్నాయని అందులో వాకాడు మండలంలోనీ దుగ్గరాజపట్నం లోని కొండూరు పాళెం, పూడి రాయి దొరువు గ్రామాల్లో ముఖాద్వారాలు పూడి పోయి ఉన్నాయని తెలిపారు. ఇటీవల ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్‌చక్రవర్తిలతో కలిసి కొండూరు పాళెం, పూడి రాయి దొరువు గ్రామాల్లో పర్యటించినప్పుడు ఆ ప్రాంతాల్లోనీ మత్స్య కారులు ముఖద్వారం (లాక్స్ ) తీయించాలని అర్జీలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్‌చక్రవర్తి మాట్లాడుతూ గతంలో మా తండ్రి దివంగత మహానేత బల్లి దుర్గాప్రసాద్ రావు ఎమ్మెల్యే గా, మంత్రి గా, ఎంపీ గా ఉన్నప్పుడు వాకాడు మండలం లోని అక్కడ ప్రజలు ముఖద్వారం పూడిక పనులు చేపట్టాలని కోరడం తో మా తండ్రి ఆనాటి ముఖ్యమంత్రి దృష్టికి ముఖాద్వారం సమస్యలు తీసుకెళ్ళితే పట్టించుకోలేదన్నారు. 2019లో అధికారంలోకి వస్తే పులికాట్ సరస్సు ముఖం ద్వారం పనులు చెప్పడతాను హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి 129 కోట్ల రూపాయలు తో ముఖాద్వారం పనులు కు శంకుస్థాపన చేపడుతున్నట్లు తెలిపారు. దింతో 50వేల మత్స కారులకు జవానోపాధి దొరుకుతుంది అనీ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనను నియోజకవర్గ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ప్రజా ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, వైసీపీ నేతలు యర్రటపల్లి మధుసూదన్ రెడ్డి, రాజనేని పిచ్చయ్యనాయుడు, విజయ్‌కుమార్, మీరా రెడ్డి, నరమాల రమణయ్య, శ్రీరాం గురుస్వామి, సతీష్ రెడ్డి, వైసీపీ నాయుకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ కేంద్రంలో పిల్లలకు బట్టలు పంపిణీ.

**బోగోలు మేజర్ న్యూస్:**-బోగోలు బిట్రగుంటకు చెందిన సాయి బాబా సేవకురాలు ఐశ్వర్య మంగమూరు ఆదరణ కేంద్రంలోనీ పిల్లలకు బట్టలు,స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఐశ్వర్య మాట్లాడుతూ ఆదరణ కేంద్రం పిల్లలకు బట్టలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని ఆదరణ కేంద్రముకు తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదరణ కేంద్రం డైరక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు సాయి పూజిత సుజిత్ సురేష్ తదితరులు పోల్గొన్నారు.

## జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ అప్పుల మయయం- మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** అరాచక వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల మయమయిందని మాజీ ఎంపీ,సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల ఆధ్వర్యంలో శనివారం నాయుడుపేట మండలంలోని పెరికిలంపాడు కండ్రిగ గ్రామంలో గుంతల ఆంధ్రప్రదేశ్ దారేది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం గత నాలుగున్నర ఏళ్ల పాలనలో 10 లక్షల కోట్ల అప్పు చేసి ఆ భారాన్ని ప్రజలపై మోపిందని అన్నారు. 10 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిన ప్రభుత్వం ఒక్క రోడ్డు కూడా నిర్మించలేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు గుంతల మయంగా తయారయిందని అన్నారు. ఆర్థికవేత్త విజన్ గల నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు. వైసీపీ నాయకుల అవినీతి అక్రమాల కారణంగానే రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు దుర్భర స్థితికి చేరుకున్నాయని తెలియజేశారు. వైసిపి నాయకులు చేస్తున్న అక్రమ ఇసుక, గ్రావెల్, మట్టి తండాల వల్ల రోడ్లు ధ్వంసం అయ్యాయని అన్నారు. అక్రమ దందాలతో కోట్ల రూపాయల దండుకున్న వైసీపీ నాయకుల కారణంగా గ్రామీణ రోడ్లుఅధ్వానంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. భానున్న ఎన్నికల్లో వైసిపి గుణపాఠం చెప్పాలని తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇసుక, గ్రావెల్, మట్టి అక్రమ రవాణా చేస్తూ కోట్లు గడిస్తున్న వైసిపి నాయకులు కారణంగా ధ్వంసమైన రోడ్లలో అనేకమంది దుర్మరణం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వైసిపి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని కోరారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థి విజయం కోసం కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణారెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి తుపాకుల కన్నమ్మ, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, నాయుడుపేట, దొరవారి సత్రం,ఓజిలి మండల పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి అశోక్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులు నాయుడు, విజయ్ కుమార్ నాయుడు, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు చెందేటి సుజాత, గుంటమడుగు సుగుణమ్మ, ఎస్సీ సెల్ నాయకులు గోను జకరయ్య, వెంకటయ్య,గోను బాబు, జనసేన పార్టీ నాయకులు యశ్వంత్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# దాడికి మాకు ఎలాంటి సంబంధం లేదు.... కావాలనే మాపై బురద చల్లుతున్నారు...



### మాపై రాజకీయంగా ఎంత బురద చల్లినా ప్రజలకు మెమెంటో తెలుసు...

### ముస్లిం సమాజాన్ని, మా తల్లి ని తిట్టాడని చెప్తే అడగడానికి వెళ్ళాం- అబ్దుల్ జలీల్

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** వ్యాపార పరంగా మాకు చేసిన, జరిగిన అన్యాయాన్ని ఎప్పుడూ బహిరంగంగా ప్రస్తావించలేదు... ప్రస్తావించబోము..దేవుడిచ్చిన శక్తి సామర్థ్యాలతో తిరిగి పుంజుకుంటాం...అధికారంలో ఉన్నప్పుడు మా వల్ల ఏదైనా తప్పు జరిగిందా అనేది ప్రజలు గుర్తుచేసుకోవాలి...అక్రమ ఆర్జనతో పైకి రాలేదు... కష్టపడి కింద స్థాయి నుంచి పైకి వచ్చాం.కిషోర్ రెడ్డి కి మాకు రాజకీయ, వ్యాపార లావాదేవీలు లేవు...గొడవ పడిన వ్యక్తులు రాజీపడడం లో తప్పులేదు కానీ మా పై బురద చల్లడం సబబు కాదు.నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ సోదరుడు అబ్దుల్ జలీల్ శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ జలీల్ మీడియా తో మాట్లాడుతూ...మున్వర్ పై జరిగిన దాడికి మాకు ఎటువంటి సంబంధం లేదు. ఆయనకు మద్దతుగా తాము వెళ్లేము తప్ప అతన్ని రాజకీయంగా వాడుకొని తాము లబ్ధి పొందే అంత స్థాయికి దిగజార లేదు. రెండు రోజుల క్రితం మునువరకు కిషోర్ రెడ్డికి భూ లావాదేవీల విషయంలో గొడవ అయింది. మాకు ఫోన్ చేసి ముస్లింలను తిడుతున్నాడు మీ అమ్మని తిడుతున్నాడు అని మమ్మల్ని రెచ్చగొట్టి మీరు ఇక్కడికి రండి అని పిలిచాడు...

పిలిపించి ఏం జరిగిందో కనుక్కుంటుంటే ముస్లింలను తిడితే మీ అమ్మని తిడితే మీరు రారా అని మమ్మల్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేశాడు సరే అసలేం జరిగిందో తెలుసుకుందామని మున్వర్ ను తీసుకొని కిషోర్ రెడ్డి ఆఫీస్ కు వెళ్లాం.కిషోర్ రెడ్డి లేకపోవడంతో మునువర్ను ఒకచోట దింపేసి మేము ఇంటికి వెన్నుతిరిగి తిరిగాము తిరిగిన ఐదు నిమిషాలు తర్వాత మునివర్ మళ్ళీ ఫోన్ చేసి నన్ను కొట్టేశారు త్వరగా రండి అంటే వెనక్కి వెళ్ళాము...అక్కడ వెళ్లేసరికి మును వరకు దెబ్బ తగిలి రక్తం వస్తుంది అతన్ని తీసుకొని రూరల్ పోలీస్ స్టేషన్కు వెళ్లి అక్కడ నుంచి జిజిహెచ్ కు వెళ్లి మెరుగైన వైద్యం కోసం అపోలోకు తరలించాం..అపోలోలో మున్వర్ ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగా కిషోర్ రెడ్డి పై 324 కేసు నమోదు చేశారు లేదు కిషోర్ రెడ్డి పై 307 నమోదు చేయాల్సిందేనని మున్వర్ హడావిడి చేశారు..అంతా చేసిన మున్వర్ ఒక కట్టు కథ అల్లి మీడియా ముందుకు వచ్చారు. ముస్లిం సోదరుడిగా సహాయం చేయడానికి ముందుకు వెళితే ఇంతటి దుర్మార్గం చేస్తారని ఊహించలేదు..మాకు కిషోర్ రెడ్డికి ఎటువంటి రాజకీయ వ్యాపార లావాదేవీలు లేవు. వ్యాపార పరంగా మాకు చేసిన, జరిగిన అన్యాయాన్ని గతంలో ఎక్కడా ప్రస్తావించలేదు ప్రస్తావించబోము అదంతా మా వ్యక్తిగతం.అధికారంలో ఉన్నప్పుడు మా వల్ల ఏదైనా సమస్య వచ్చిందా ఏదైనా తప్పు చేశానా అనేది ప్రజలే గుర్తుచేసుకోవాలి..మాపై రాజకీయంగా ఎంత బురద చల్లినా ప్రజలు మమ్మల్ని నమ్ముతున్నారు. ఇబ్బంది అని మా గడప తొక్కిన ప్రతి ఒక్కరికి సహాయాన్ని సహకారాన్ని అందించాం అది మా ట్రాక్ రికార్డు..కింది స్థాయి నుంచి కష్టపడి పైకి వచ్చిన వాళ్ళ అక్రమ అర్జునతో వచ్చిన వాళ్ళం కాదు మేము ఆర్థికంగా నష్టపోయిన మాట వాస్తవమే దేవుడిచ్చిన శక్తి సామర్థ్యాలు ఉన్నాయి తిరిగి పుంజుకుంటాం.మున్వర్ ను పార్టీలపరంగా చూడలేదు ఒక ముస్లిం సోదరుడిగా భావించి అతనికి అండగా నిలబడ్డాం. ఎవరైనా తల్లిని తిడితే ప్రశ్నించకుండా ఉంటారా నేను ప్రశ్నిద్దాం అనే వెళ్ళా..గొడవ పడిన వ్యక్తులు రాజీ పడటంలో తప్పులేదు కానీ మాపై బురద చల్లటం సరైన పద్ధతి కాదు..మున్వర్ కిషోర్ రెడ్డి పై ఒకటికి రెండు మార్లు స్టేట్మెంట్లు ఇచ్చారు 307 నమోదు చేయాలని పలువురిని డిమాండ్ చేశారు...మునివర్ని వాడుకొని రాజకీయాలు చేసేంత నీచ స్థాయికి మేము ఇంకా దిగజారలేదు. జరిగిన వాస్తవాలను ప్రజలకు తెలపాలని మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశాం..ఈ మీడియా సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు నన్నే సాహెబ్, జిల్లా అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్, అశ్లాం, ఆషిక్ అలీ ఖాన్, రబ్బానీ, దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు

## " సీఎం జగనన్న పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు కిలివేటి





**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్**ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా ఈనెల 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయ స్ జగన్మోహన్ రెడ్డి సూళ్లూరుపేటలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడంతో పాటు బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు తడ మండలం మాంబట్టు సమీపంలోని అపాచీ పరిశ్రమ దగ్గర సీఎం పర్యటనకు సంబంధించిన హెలిపాడ్, బహిరంగ సభ వేదిక, పార్కింగ్ స్థలం వద్ద జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి తో పరిశీలించిన సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య . ఈ కార్యక్రమంలో సులూరుపేట చెంగాలమ్మ ఆలయ కమిటీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి. గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్. నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ సూళ్లూరుపేట మున్సిపల్ కమిషనర్ తదితర అధికారులు. నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు

## సీఎం పర్యటన స్థల పరిశీలించిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూళ్లూరుపేట పర్యటన సందర్భంగా ఏర్పాటుచేస్తున్న సభాస్థలిని శనివారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పరిశీలించారు. ఈనెల 21వ తేదీన మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా పులికాట్ ముఖద్వారా పూడిక తీత పనులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. అలాగే 35 కోట్ల రూపాయలతో సూళ్లూరుపేట లోని శ్రీ చంగాలమ్మ ఆలయం వద్ద కాళంగి నది బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా జరుగునున్న బహిరంగ సభ, హెలిపాడ్ స్థలంలో ఏర్పాట్లను ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య





పరిశీలించారు.ఆయన వెంట నాయుడుపేట ఏఎంసీ మాజీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సంజీవన్న యువసేన పట్టణ అధ్యక్షుడు పొట్లపూడి రాజేష్ ఉన్నారు.

# బృహత్తర నిత్యాన్నదానం

## -పేదలకు వరప్రసాదం

## -కంచి ఔదార్యం

### శ్లాఘనీయం -డాక్టర్ “చిల్లూరు’





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వవైద్యశాలలో స్థానికుడు, హైదరాబాదులో స్థిరపడిన శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి ఏర్పాటుచేసిన నిత్యాన్నదాన కార్యక్రమంలో శనివారం అయ్యప్పమాలధారణలో ఉన్న మాజీ జెడ్పిటిసి మెంబర్, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మెన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, ఇంకా పలువురు అయ్యప్పస్వాములు పాల్గొని స్వచ్ఛందంగా సేవలందించారు. హాస్పిటల్‌కు వచ్చే ఔట్‌పేషెంట్లు, వారితోపాటు వచ్చే సహాయకులు, ఇన్‌పేషెంట్ల వద్ద ఉంటుండే సహాయకులకోసం కంచిపరమేశ్వరరెడ్డి తన జన్మస్థలంలో సామాజికసేవా కార్యక్రమం నిర్వహించాలన్న తలంపుతో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. అందుకుగాను దాదాపు 60లక్షల రూపాయల వ్యయంతో స్వంత భవనం కూడా నిర్మించారు. రోజుకు కనీసం 700మందికి అత్యంత రుచికరంగా,హోటల్‌భోజనాన్ని మరిపించే విధంగా నాలుగుకూరలు, రసం, మజ్జిగలతో అందరికీ సమకూరుస్తున్నారు. కంచి దాతృత్వం, సేవాగుణంలను అన్నివర్గాల వారు కొనియాడుతుంటారు. ఈ అన్నదాన కార్యక్రమం ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. పట్టణానికి 2కిలోమీటర్లదూరంలో హాస్పిటల్ ఉన్నందున రోగులు, వారి బంధువులు హాస్పిటల్‌లో వైద్యపరిక్షలు చేయించుకొని వ్యయప్రయాసలతో ఆత్మకూరుకు వెళ్ళి భోజనాలు తెచ్చుకోవడం ఇబ్బందికరంగా ఉన్న పరిస్థితిని గమనించిన కంచి ఈ బృహత్తర అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. దాంతో వివిద ప్రజాసంఘాల వారు, ఉద్యోగ,భక్తమండలి,ఉపాధ్యాయ వర్గాల వారు తరచూ అక్కడికెళ్ళి తమవంతుగా స్వచ్ఛందంగా సేవలందిస్తుంటారు. ఈకార్యక్రమాన్ని కంచి మిత్రబృంద ప్రతినిధులు మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, కె.వి.శేషారెడ్డి, కుడుముల సుధాకర్‌రెడ్డిలు నిత్యం పర్యవేక్షణ చేస్తుంటారు. స్థానిక తెలుగుభారతిసేవాపమితి ప్రతినిధులు నిత్యం సేవలందిస్తుంటారు. కాగా డాక్టర్ ఆదిశేషయ్య స్వచ్ఛందంగా పాల్గొని సేవలందించారు. అక్కడి అన్నదాన కార్యక్రమం, హాస్పిటల్‌కు వచ్చే పేదలు భోజనం చేస్తుండడం తదితరాలను ఆయన పరిశీలించి దాత కంచిపరమేశ్వరరెడ్డి సేవానిరతిని కొనియాడారు. జన్మనిచ్చిన గడ్డపై భారీవ్యయంతో అత్యంత బృహత్తర నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభించడం, జన్మస్థలానికి పెద్ద మొత్తంలో స్వంతనిధులు వెచ్చించి శాశ్వతంగా కొనసాగించేలా నిర్ణయించడం సంతోషదాయకమని డాక్టర్ చిల్లూరు పేర్కొంటూ ఇదేరోజు అక్కడికి పరిశీలనకు వచ్చిన దాత పరమేశ్వరరెడ్డిని అభినందించారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి నున్నా సంతోష్‌కుమార్, కార్యక్రమపర్యవేక్షకులు జయేంద్రప్రసాద్‌రెడ్డి, కె.వి.శేషారెడ్డి, పలువురు అయ్యప్పమాలధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో కులగణన సర్వే సక్రమంగా చేయాలి





## నమోదుకు శిక్షణను అనుసరించాలి

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కులగణన సర్వే ప్రక్రియను అందరూ సక్రమంగా నిర్వహించాలని నెల్లూరు జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణాధికారి, జిల్లా స్పందన నోడల్ అధికారి బి.చిరంజీవి అధికారులు, సిబ్బందికి సూచించారు. ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన డివిజన్‌స్థాయి కులగణన సర్వే అంశంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న జియివో చిరంజీవి మాట్లాడుతూ కులగణన సర్వే నిర్వహించాల్సిన విధానం, ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో నమోదు తదితరాలను వివరించారు. రాష్ట్రంలో తొలుతగా పైలెట్ మున్సిపాలిటీలుగా కొన్నింటిని ఎంపికచేసి సర్వేప్రక్రియను ప్రారంభించారు. అందులో ఆత్మకూరు మున్సిపాలిటీని ఎంపికచేయడంతో ఇటీవల జిల్లా జాయింట్‌కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, జెడ్పి సియివో చిరంజీవి,వివిద శాఖల జిల్లా అధికారులు సమావేశం నిర్వహించడం, స్థానిక అరుంధతీయసచివాలయ పరిధిలోని 12వవార్డు ప్రాంతంలో సర్వేను పరిశీలించడం తెల్సిందే. సర్వే నిర్వహణా తీరు, యాప్‌లో నమోదు చేసే విధానాలను వివరించిన సియివో చిరంజీవి యాప్‌ను ప్రొజెక్టర్ ద్వారా స్క్రీన్‌పై ఓపెన్‌చేసి నమదు చేసే విధానాలను పూర్తిగా వివరించి అవగాహన కల్పించారు. ఈ శిక్షణ మేరకు అందరూ తమకు కేటాయించిన ప్రాంతాల్లో సర్వే నిర్వహించాలని, వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆయన సూచించారు. సర్వేను నియమావళి మేరకు ఇంటింటికెళ్ళి నిర్వహించాలని, ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని ఆయన సర్వేసిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో కె.మధులత, జిల్లా బిసి సంక్షేమాధికారి వెంకటయ్య, స్థానిక మున్సిపల్ కమీషనర్ బి.నాగేశ్వరరావు, తహశిల్దారు జగదీష్‌బాబు, ఎంపిడిపి పి.ఐజాక్‌ప్రవీణ్, బిసి సహాయసంక్షేమాధికారులు ఎం.శ్రీదేవి, నారశింహారెడ్డి, డివిజన్‌లోని అందరు ఎంపిడివోలు, తహశిల్దార్లు, వైకెపి ఏపిఎంలు, ఇంకా పలువురు జిల్లా, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత కొత్త చేయూతద్వారా

## మృతులకుటుంబాలకు

## ఆర్ధికసాయం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని ప్రభుత్వ జిల్లావైద్యశాలలో తమ శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభించిన నిత్యాన్నదాన పథకాన్ని నిరంతరాయంగా జీవితకాలం కొనసాగిస్తామని ప్రకటించి గత 8నెలలుగా సాగిస్తున్న ట్రస్ట్ చైర్మెన్, బృహత్తర అన్నదానప్రధాత కంచి పరమేశ్వరరెడ్డి మరో వినూత్న ఆర్ధికచేయూత కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా శనివారం నాలుగు మృతుల కుటుంబాలకు 10వేల రూపాయల వంతున ఆర్ధికసాయమందించారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 23వార్డుల పరిధిలో ఎవరైనా మృతిచెందితే ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున ఆర్ధికసాయమందించేలా నిర్ణయించానని ప్రకటించిన కంచి గతనెల21వతేదీ నుండే ఈ కార్యక్రమాన్ని అమలులోకి తెచ్చారు. ఈమేరకు శనివారం ఆత్మకూరులో 23వవార్డ పరిధిలోని మృతుడు గుజ్జుల సుబ్బరాయుడు కుటుంబానికి, అదేవార్డు పరిధిలో ముస్లింకాలనీకిచెందిన సయ్యద్‌షకీలాబీ కుటుంబానికి, 19వవార్డు పరిధిలోని ఏసిఎస్‌ఆర్‌కాలనీలో మృతుడు గంధళ్ళ రమణయ్య కుటుంబానికి, ముస్లింకాలనీలో మృతురాలు షేక్ మస్తాన్‌బీ కుటుంబానికి 10వేల రూపాయల వంతున 40వేల రూపాయల ఆర్ధికసాయాన్ని దాత కంచి పరమేశ్వరరెడ్డి అందజేశారు. మృతుల కుటుంబాల వారు దాతకు ధన్యవాదాలు తెలుపగా కౌన్సిలర్ చెరుకూరు కామాక్షయ్యనాయుడు, వైసిపి నాయకుడు కొండా వెంకటేశ్వర్లు మృతులకుటుంబాలకు ఆర్ధికంగా చేయూత ఇచ్చిన దాత కంచి సేవానిరతిని కొనియాడి అభినందించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిత్యాన్నదాన కార్యక్రమ పర్యవేక్షకులు, కంచి సన్నిహితులు కె.వి.శేషారెడ్డి, మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, మెప్మా ఆర్‌పిలు నాగదేవిక, జబీనా, శాంతి, అఖినోరాణి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకుల్లో జాయింట్ ఖాతాలను

## వెంటనే ప్రారంభించేలా చూడాలి

### -ఆర్డీవోకు ఎస్ఎఫ్ఐ నేతల విన్నపం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని బ్యాంకుల్లో విద్యార్ధులకు సంబంధించి జాయింట్ అకౌంట్లను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకుడు శనివారం స్థానిక ఆర్డీవో కె.మధులతకు వినతిపత్రం అందజేశారు. జగనన్నవిద్యాదీవెన పథకానికి విద్యార్ధులు తమ తల్లిదండ్రులతో జాయింట్ ఖాతాను ప్రారంభించి ఈనె24వతేదీలోగా అందజేయాలని ప్రభుత్వం నిర్ధేశించిందని, కానీ బ్యాంకుల్లో రేపు,మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని వారు ఆర్డీవోకు వివరించారు. బ్యాంకుల్లో ఖాతాలు ప్రారంభించి నిర్ణీత గడువులోగా ఇవ్వకుంటే వారు నష్టపోతారని వివరించారు. పట్టణంలోని అన్ని బ్యాంకుల్లో వెంటనే జాయింట్ ఖాతాలు ప్రారంభించేలా చూడాలని వారు ఆర్డీవోకు విన్నవించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో విద్యార్ధులకు వివిద పోటీలనిర్వహణ



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని శాఖా గ్రంధాలయంలో 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం లైబ్రేరియన్ ఓంకారం శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో విద్యార్ధులకు వివిద రకాల పోటీలను నిర్వహించారు. పట్టణంలోని వివిద హైస్కూళ్ళలో విద్యార్ధులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. మాదకద్రవ్యాలు సమాజానికి గొడ్డలిపెట్టు ,నిర్మూలనకు సూచనలు అనే అంశంపై వక్తృత్వ పోటీలు, ప్రపంచశాంతి వెల్లివిరియడానికి మనవంతు కృషి అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించామని శ్రీనివాసరాజు పేర్కొన్నారు. విజేతలకు వారోత్సవాల ముగింపు సమావేశంలో బహుమతీప్రధానం గావిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్ధులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధి మరియు ఆవాస ప్రాంత ప్రణాళికలపై సమావేశము.

**ఉదయగిరి మేజర్ న్యూస్** పాఠశాల అభివృద్ధి ఆవాస ప్రాంతప్రణాళికలపై ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 1 శ్రీ షేక్ మస్తాన్ వలీ మరియు మండల విద్యాశాఖ అధికారి 2 శ్రీ తోట శ్రీనివాసులు ల ఆధ్వర్యంలో శనివారంస్థానిక స్త్రీ శక్తి భవన్ నందు ఉదయగిరి మండలంలోని అన్ని పాఠశాలల మరియు ప్రభుత్వ జూనియర్ కాలేజీ ల ప్రధానోపాధ్యాయులకు పాఠశాల అభివృద్ధి ప్రణాళిక మరియు ఆవాస ప్రాంత ప్రణాళికల పై సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశం నందు మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ప్రతి పాఠశాల పరిధిలోని గ్రామంలో ప్రధానోపాధ్యాయులు గ్రామసభలు నిర్వహించి ఆ పాఠశాల అభివృద్ధికి కావలసిన వనరులు నిధులను గ్రామసభలో చర్చించి పాఠశాల అభివృద్ధి మరియు ఆవాస ప్రాంత ప్రణాళికలలో చేయవలెనని సూచించారు. 2024-25 మరియు2025-26విద్యా సంవత్సరంలోకి సంబంధించి పాఠశాలల అభివృద్ధికి ఏ ఏ వనరులు అవసరమవుతాయి మరియు ఎంత నిధులు కావాలో



సంబంధిత పాఠశాల అభివృద్ధి మరియు ఆవాస ప్రాంత ప్రణాళికలలో నమోదు చేయవలెనని తెలియజేశారు. ఈనెల 23వ తేదీ లోపు గ్రామసభలు నిర్వహించి పాఠశాల అభివృద్ధి మరియు ఆవాస ప్రాంత ప్రణాళికలను పూరించి మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయమునకు అందజేయలన్నారు.

# కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రమేష్ ను పరామర్శించిన మలేపాటి.

**బోగోలు మేజర్ న్యూస్:-**బోగోలు మండలం సిఆర్ పాలెం పంచాయితీ, పాతపాలెం గ్రామ వాస్తవ్యులు చంచంగారి రమేష్ కిడ్నీ సమస్యతో నెల్లూరు లోని అరవింద్ కిడ్నీ సెంటర్ నందు చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కావలి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. అధైర్య పడవద్దని పార్టీ అన్ని విధాల ఆదుకుంటుందని అన్నారు .వీరివెంట తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రళయకావేరి గోవిందు, బుచ్చంగారి శ్రీను, కోడూరు శ్రీను మరియు వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.



# ప్రైవేటు పాఠశాలలకు భారీ ఊరట-ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.

**నెల్లూరు మేజర్ న్యూస్:** ప్రైవేటు పాఠశాలలకు భారీ ఊరటని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం, గతంలో మూడు సంవత్సరాలకు గుర్తింపు పొంది ఉన్న పాఠశాలలకు రెన్యువల్ తో సంబంధం లేకుండా 8 సంవత్సరాలు గుర్తింపు లభించేలా చూడాలని ,మంత్రివర్యులు ముఖ్యమంత్రివర్యులు, కోరిన పిమ్మట, వారు స్పందిస్తూ నేడు గతంలో మూడు సంవత్సరాల గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలన్నింటికి కూడా 8 సంవత్సరాలు గుర్తింపు లభించేలా జీవో ఇవ్వడం జరిగింది అని అన్నారు. దీనివలన రాష్ట్రంలో సుమారు 2 వేల కు పైగా ప్రైవేట్ పాఠశాలలు 3 సంవత్సరాలను పూర్తిచేసుకుని కొత్తగా రెన్యువల్ కు అప్లై చేయకుండానే 8 సంవత్సరాల రెన్యువల్ గుర్తింపు దక్కడం గొప్ప పరిణామం,ఈ జీవో విడుదల కావడంపై ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు హర్షం వ్యక్తం చేశాయి.అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఇప్పటికే 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పాఠశాలలు రెన్యువల్ కు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు ఇబ్బంది పడుతున్న తరుణంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ప్రభుత్వంతో చేసిన చర్చల ఫలితంగా వారు ఆఫ్ లైన్ ద్వారా కూడ రెన్యువల్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు.పది సంవత్సరాల పూర్తి చేసుకున్న పాఠశాలలు రెన్యువల్ కు దరఖాస్తు చేసుకునేందుకు ఎమ్మెల్సీ ల విజ్ఞప్తి మేరకు 31 డిసెంబర్ 2023 వరకు గడువు పొడిగించడం జరిగింది.ఇలా ప్రభుత్వంతో చర్చించిన మూడు ప్రధానమైన అంశాల గురించి ప్రభుత్వం చాలా సానుకూలంగా నిర్ణయం తీసుకొని ఈరోజు జీవో నెంబర్ 90 ను విడుదల చేయడం జరిగింది. ఈ జీవో విడుదల చేయడంలో సహాయ సహకారాలు అందించిన మంత్రి బొత్స సత్యనారాయణ కి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి కి, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి,ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని ప్రైవేటు పాఠశాల యజమాన్యాలు హర్షం వ్యక్తం చేశాయి.

# విక్రమ సింహపురి యూనివర్సిటీ ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు.



**నెల్లూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** విక్రమ సింహపురి యూనివర్సిటీలో శనివారం నాడు డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ , ఆంధ్ర విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైస్ ఛాన్స్ లర్ సుందరవల్లి , రిజిస్ట్రార్ రామచంద్ర రెడ్డి , ప్రిన్సిపాల్ విజయ ఆనంద్ కుమార్ బాబు చే పుష్పాంజలి చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా వైస్ ఛాన్స్ లర్ సుందరవల్లి మాట్లాడుతూ మన యూనివర్సిటీలో ఉన్న ప్రతి అమ్మాయి తనకు సమస్య వస్తే ఝాన్సీ లక్ష్మీబాయి లాగా తయారవ్వాలి. అప్పట్లో ఝాన్సీ లక్ష్మీబాయి శత్రువులతో విరోచితంగా పోరాడారు. అందుకే చరిత్రలో నిలిచారు . ప్రతి అమ్మాయి ఆదర్శంగా తీసుకొనే విదంగా నిలిచారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ మధుమతి , ఆంధ్ర విద్యార్థి సంఘం నాయకులు తురకా ప్రసాద్,డిపార్ట్మెంట్ అఫ్ సోషల్ వర్క్ ఫాకల్టీ బి .వి.సుబ్బారెడ్డి , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 9న నేషనల్ లోక్ అదాలత్.



**నెల్లూరు మేజర్ న్యూస్:**నెల్లూరు జిల్లాలోని న్యాయస్థానంలో డిసెంబర్ 9న,నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించబడును.ఈ లోక్ అదాలత్ లో జిల్లాలోని న్యాయస్థానాలలో ఉన్న పెండింగ్ కేసులు సివిల్, చెక్ బౌన్స్, బ్యాంకింగ్ మోటర్ ప్రమాదాల కేసులు, కుటుంబ తగాదాలు (విడాకులు కేసులు కాకుండా )పారిశ్రామిక వివాదాలు , రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవచ్చును. భారత ప్రధాన న్యాయమూర్తి, ప్యాట్రన్ ఇన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ , ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తి రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లాలో నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించబడును .శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి యామిని ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి కె వాణి ఆధ్వర్యంలో నెల్లూరు , 9 మండల న్యాయ సేవాధికార సంఘాలు అనగా కోవూరు,కావలి ,గూడూరు, వెంకటగిరి, ఆత్మకూరు ,కోట, ఉదయగిరి ,సూళ్లూరుపేట, మరియు నాయుడుపేట నందు నిర్వహించబడును.లోక్ అదాలత్ వల్ల ప్రజలకు త్వరితగతిన న్యాయం పొందే అవకాశం , కోర్టు ఖర్చులు , విలువైన సమయాన్ని కూడా ఆదా చేసుకోవచ్చు అంతేకాక లోక్ అదాలత్ ఇచ్చే తీర్పు అప్పీలు కూడా ఉండదు అందువల్ల వివాదాలు శాశ్వత పరిష్కారానికి నోచుకుంటాయి.

# టిఎంఆర్ గ్రూప్స్ మేనేజింగ్ డైరెక్టర్ తంబిరెడ్డి మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు





తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్ టిఎంఆర్ గ్రూప్స్ అధినేత, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తంబిరెడ్డి మోహన్ రెడ్డికి పలువురు వైసీపీ నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయన ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉంటూ మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఒక ప్రకటనలో కోరారు. నాయుడుపేట మండల వైసీపీ కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, నాయుడుపేట ఏఎంసి చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి,వైసిపి తిరుపతి జిల్లా కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్, నాయుడుపేట ఏఎంసి డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులు బైనా మల్లికార్జున్ రెడ్డి, ఓజిలి వైసీపీ మండల కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డి, కటకం జయరామయ్య, పిండుకూరు మధుసూదన్ రెడ్డి,పలువురు వైసిపి నాయకులు మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కార్తీకమాస వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు.



**బోగోలు మేజర్ న్యూస్:-**నందమూరి బాలకృష్ణ సైన్యం ఆధ్వర్యంలో డిసెంబర్ రెండవ తేదీన కొండ బిట్రగుంట లో జరగనున్న కార్తీకమాస వనభోజనాలకి ఏర్పాట్లు పరిశీలనకు టిడిపి బోగోలు మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నెల్లూరు జిల్లా నందమూరి బాలకృష్ణ గౌరవ అధ్యక్షుడు వై.రవి పాల్గొన్నారు కొండ బిట్రగుంట లో నిర్వహించనున్న కార్తీక మాస వనభోజనాలకు తెలుగుదేశం పార్టీ అభిమానులు,నందమూరి అభిమానులు కుటుంబ సమేతముగ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీవీ ఆర్టిస్ట్ సింగంశెట్టి మురళీమోహన్రావు, నారా శ్రీనివాసులు నాయుడు, కుంచాల శ్రీనివాసులు రెడ్డి, బోగోలు మండలం టిడిపి కన్వీనర్ నాగేశ్వరరావు,, మస్తానయ్య,వెంకటేశ్వర్లు, ఆవుల సురేష్, అశోక్, రావి విజయ్, పెద్దలు పాల్గొన్నారు.

## వెంకటగిరిలో చైన్ స్నాచింగ్

**వెంకటగిరి మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వెంకటగిరి టిటిడి కళ్యాణమండపం రోడ్డులో బైక్ పై వచ్చి వసంత అనే మహిళ పశువులు మెపుతుండగా ఆమె మెడలో నుంచి నాలుగు సవర్ల బంగారు సరుడుని దోచుకెళ్లిన గుర్తుతెలియని యువకులు.వెంటనే ఆ మహిళ కేకలు వేయగా ద్విచక్ర వాహనంలో పరారు అయ్యారు.వెంటనే పోలీస్ వారికీ సమాచారం ఇవ్వగ సంఘటన స్దలం కి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.ఈ ఘటన తో అటుగా మహిళలు వెళ్ళడానికి బయపడుతున్నారు.

## మద్యంతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారు : వేలూరు

### మద్యపాన నిషేధం పేరుతో అధిక రేట్లు

### జగన్ సర్కార్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన వేలూరు

### పథకాల రూపంలో ఇవ్వడం

### అధిక రేట్లుతో లాక్కోవడం



**పెళ్ళకూరు మేజర్ న్యూస్** :ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సియం వైయస్ జగన్ మెహన్ రెడ్డి మందుబాబులకు భారీ షాక్ ఇచ్చారని, మద్యంతో వచ్చిన ఆదాయంతో ప్రభుత్వంని నడుపుతున్నారని మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వేలూరు కళ్యాణ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు.తన స్వగ్రామమైన శిరసనంబేడు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... వైసీపీ ప్రభుత్వం ఏర్పడక ముందు సియం జగన్ మోహన్ రెడ్డి 2019 ఎన్నికల ముందు ప్రజాసంకల్ప యాత్రతో పాదయాత్ర చేసి అధికారం చేపట్టిన వెంటనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందచేయడం కోసం నవరత్నాలు ప్రవేశపెట్టారని వారు తెలిపారు.ఈ నవరత్నాలు లో భాగంగా ఒక రత్నం మద్యపాన నిషేధం అని వారు తెలిపారు. సియం జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఎన్నో ప్రెస్ మీట్ లో బహిరంగ సభలలో రాష్ట్రములో మధ్యాన్ని నిషేదిస్తాం అని చెప్పి ఇప్పుడు ఏకంగా ఆ మద్యం ద్వారానే రాష్ట్ర ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని వారు మండిపడ్డారు.గత టీడీపీ ప్రభుత్వంలో ఒక కోటర్ విలువ 80 నుండి 100 మధ్యలో ఉండగా బీర్ విలువ 110 రూపాయలు ఉండగా ఇప్పుడు ఏకంగా వాటిని రెండింతలు చేసి పథకాలు రూపంలో ప్రజలకు డబ్బులు ఇచ్చి మద్యం అనే కాకుండా నిత్యావసర ధరలు పెంచి వెనక్కి లాక్కొవడం సరికాదని వారు తెలిపారు.అదేవిదంగా అడిషనల్ టాక్స్ ద్వారా ఇప్పుడు క్వాటర్ పై 10 నుండి 20 పెంచి రూపాయలు నుండి శాతం లోకి మార్చరని వారు తెలిపారు.ఇలాంటి దుర్మార్గమైన పాలన పోవాలంటే రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి ని చేసుకోవలని వారు పిలుపునిచ్చారు.

## ఏఎస్ పేట తాహసిల్దార్ గా నాగరాజు



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్పేట మండల ఇన్చార్జి తహసిల్దార్ గా ఎం నాగరాజుశనివారం బాధ్యతలు చేపట్టారు ఏ ఎస్ పేట లో విధులు నిర్వహిస్తున్న హనుక్ బాబు సెలవు పై వెళ్లడంతో సంగం తాసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న నాగరాజుకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఏఎస్ పేట తహసీల్దార్ ఎఫ్ఎసిగా ఉన్నతాధికారులు నియమించారు ఆ మేరకు ఆయన శనివారం బాధ్యతలు చేపట్టారు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల ప్రజలకు రెవిన్యూ పరంగా ఎలాంటి సమస్యలు ఉన్న తనదృష్టికి తేవాలని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు ఈయన గతంలో ఇక్కడ డిప్యూటీ తాసిల్దార్ తాసిల్దారుగా విధులు నిర్వహించి ఉన్నారు రెవెన్యూ సమస్యలు పరిష్కరించడానికి గతం లో ఇక్కడ పని చేసిన అనుభవం కూడా తోడ్పడుతుందని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ కు రీ సర్వే డిటి, సతీష్ కుమార్, ఆర్ఐ రవితేజ రెవిన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి అభినందించారు

## ప్రజలు విసిగిపోయారు..వైసీపీ మాకొద్దు...టీడీపీనే కావాలంటున్నారు



**మాజీ మంత్రి పొంగూరు నారాయణ**

**నెల్లూరు నగరం 45వ డివిజన్‌లో...బాబు షూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ .**

**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని 45డివిజన్ లో బాబు షూరిటీ భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ పాల్గొన్నారు. డివిజన్ ఇన్‌చార్జి డాక్టర్ జెడ్ శివ ప్రసాద్ ఆధ్వర్యంలో నారాయణకి డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. నారాయణ డివిజన్‌లో పర్యటిస్తూ బాబు షూరిటీ - భవిష్యత్ కు గ్యారెంటీ మేనిఫెస్టో కరపత్రాలను దుకాణాలకు, ఇంటింటికి పంపిణీ చేస్తూ వైసీపీ అరాచక పాలనను తెలియజేశారు. ఈ సందర్భంగామాజీ మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందనా తయారైందని,వైసీపీ ప్రభుత్రం పరిస్థితి అని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్య పరిపాలన ఈ రాష్ట్రంలో లేదని ఆరోపించారు. ఇప్పటికే ప్రజలు జగన్ ప్రభుత్వంపై విసిగి పోయారని,తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. అధికారంలోకి రాగానే,రాష్ట్ర ప్రజలందరికి మంచి పరిపాలన అందిస్తామని నారాయణ హామీ ఇచ్చారు. గత టీడీపీ హయాంలోనే సంక్షేమాన్ని,అభివృద్ధిని సమానంగా చూశామని,ప్రజలకి ఎనలేని సేవలు అందించామని ఆయన గుర్తు చేశారు. 2024లో అధికారంలోకి రాబోయే తెలుగుదేశం పార్టీయేనని ధీమా వ్యక్తం చేశారు.

అనంతరం డాక్టర్ జెడ్ శివ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ బాగుండాలంటే ఖచ్చితంగా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. అదే విధంగా నెల్లూరులో నారాయణ భారీ మెజారిటీతో విజయం సాధించడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ పుట్ట అజయ్ 45వ డివిజన్ అధ్యక్షుడు తంబీ సుజన్ యూనిట్ ఇంచార్జ్ ఎద్దు మహేష్ మద్దెల సురేంద్ర.. టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాబుకు బానిసలుగా ఉందామా.. జగన్ తో కలసి దమ్ముతో రొమ్ము విరుచుకుని ముందుకు సాగుదామా.. బీసీలంతా ఆలోచించాలి -ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్.



**నెల్లూరు మేజర్ న్యూస్:**బాబుకు బానిసలుగా ఉందామా.. జగన్ తో కలసి దమ్ముతో రొమ్ము విరుచుకుని ముందుకు సాగుదామా బీసీలంతా ఆలోచించాలి – విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం లో సామాజిక సాధికార యాత్ర బహిరంగ సభలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, మంత్రివర్గ కూర్పు, రాజ్యసభ సభ్యత్వాలు, కార్పొరేషన్ల ఏర్పాటులో బడుగు, బలహీన వర్గాలకు ప్రాధాన్యతను జగన్ ఇచ్చారని,. శాసన మండలిలో కూడా బీసీలకే అగ్రతాంబూలం ఇచ్చారని వివరించారు. 2024 ఎన్నికల్లో జగన్ ఒక్కరే ఒక పక్క వస్తే, చంద్రబాబు, పవన్ మరోవైపు మాయ మాటలతో వస్తున్నారని, ప్రజలు ఈ అంశాన్ని ఆలోచించాలన్నారు. 75 ఏళ్ల తర్వాత బీసీలకు రాజ్యాధికారం కల్పించిన జగన్ మోహన్ రెడ్డి కావాలా, మళ్లీ 70 ఏళ్ల వెనక్కి వెళ్లేలా చంద్రబాబును తెస్తారో ప్రజలు ఆలోచన చేసుకోవాలని పిలుపునిచ్చారు. జగన్ ను సీఎంగా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. నెల్లూరు జిల్లాలో నాకు మంత్రి పదవి ఇస్తే గొర్రెలు కాచుకునే వారికి ఇచ్చారని హేళన చేసారని, కానీ జగన్ సాహసోపేతంగా నిర్ణయం తీసుకుని యాదవులకు ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. శ్రీకృష్ణుడు, ఏసు ప్రభువు కూడా గోడ్లు కాచుకునేవారిని, తర్వాత ప్రజల ఆరాధ్య దైవంగా మారారని గుర్తు చేసారు. పాలు అమ్ముకుంటున్నామనే నారా భువనేశ్వరి హెరిటేజ్ కంపెనీ ద్వారా యాదవుల మీద ఆధారపడి వ్యాపారం చేసుకోవడం లేదా అని ప్రశ్నించారు. నమ్మకానికి మారుపేరు బీసీలు, అలాంటి వారిని జగన్ గుండెల్లో పెట్టుకున్నారని, వచ్చే ఎన్నికల్లో ఆయన్ను మళ్లీ సీఎంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పిలుపునిచ్చారు. పవన్ వంటి సైడ్ అర్టిస్ట్ నాయకుడు అవసరామా లేదా అని యువత ఆలోచించాలన్నారు. సినిమాల్లో పవన్ పవర్ స్టార్ కావొచ్చు.. కానీ రాజకీయాల్లో మాత్రం చంద్రబాబు జెండా మోస్తాడని, అలాంటి వాడిని నాయకుడుగా ఎలా గుర్తిస్తారో యువత ఆలోచన చేయాలని కోరారు. రాజకీయాల్లో ప్రజల కోసం దమ్మున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని, సామాజిక సాధికార యాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా వస్తున్న ఆదరణ చూస్తుంటే సీఎం జగన్ పిలుపునిచ్చినట్లుగా వై నాట్ 175 సాధించడం ఖాయమని అనిల్ కుమార్ యాదవ్ ఉద్ఘాటించారు. ఈ ఆరు నెలల్లో ఇతర పార్టీల నేతలు అనేక వేషాలు వేసుకుని వస్తారని, మోసపోయి బానిసలుగా మిగిలిపోదామా. జగన్ ను గెలిపించి రొమ్ము విరుచుకుని మళ్లీ రాజ్యాధికార పదవుల్లో కొనసాగుదామా అన్నది బీసీ నేతలు ఆలోచించాలన్నారు.

## జయంపు రేషన్ వ్యాన్‌లో కట్టెలు తరలింపు పట్టించుకోని సంబంధిత అధికారులు



**బాలాయపల్లి సూర్య మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటి వద్దకే రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమం బాలాయపల్లి మండలంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం వలన ఎం డి యు రేషన్ వ్యాన్ డ్రైవర్లు తమ సొంత అవసరాలకి వ్యాన్ వాడుకుంటూ,అంతా మా ఇష్టం అంటూ వ్యాన్ లో మేము ఏదైనా సరఫరా చేసుకుంటాం , మమ్మల్ని ఎవరు అడగరు అంతా మా ఇష్టం అంటూ రేషన్ పంపిణీ చేయాల్సిన వ్యాన్లో కట్టెలు తరలిస్తున్న దృశ్యాలు కనబడుతున్నాయి, బాలాయపల్లి మండలం పరిధిలోని జయంపు గ్రామం లో కట్టెలు రేషన్ వ్యాన్‌లో తీసుకొస్తున్న దృశ్యం చూసిన ప్రతి ఒక్కరూ మనకు టైం కి బియ్యం సరఫరా చేయరు కానీ వాళ్ల పనులు కు మాత్రం రేషన్ వ్యాన్ ఉపయోగించుకుంటున్నారని ఇదేమి చోద్యం అని గుసగుసలాడుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**తడ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మాంబట్టు సెజ్ లోని వికేసి పరిశ్రమలో ఆపరేటర్ గా పని చేస్తున్న మన్నెం హేమ కుమార్ శుక్రవారం రాత్రి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది తడ ఎస్సై జేపీ శ్రీనివాసులు రెడ్డి సమాచారం మేరకు మాంబట్టు పారిశ్రామిక వాడలోని వికేసి పరిశ్రమలో ఆపరేటర్ గా పనిచేస్తున్న మన్నెం హేమ కుమార్ పనిచేస్తున్నాడు పరిశ్రమ ఆవరణములోనే ఉన్న క్వార్టర్స్ లో నివాసం ఉంటూ శుక్రవారం రాత్రి సూళ్లూరుపేటకు తన మోటార్ సైకిల్ పై అతివేగంగా వెళు తుండగా ప్రమాదవశాత్తు వాహనం అదుపుతప్పి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో పరిశ్రమ కార్మికులు గాయపడ్డ హేమకుమార్ను 108 వాహనం ద్వారా సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పరిస్థితి విషమంగా ఉండడంతో హేమకుమారును అపోలో ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడని ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తడ పోలీసులు పేర్కొన్నారు

# రాత్రి పగలనక ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి





## కిలివేటితో గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ తోడునీడగా

**తడ మేజర్ న్యూస్ :**ఈనెల 21వ తేదీన ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం నాడు పులికాట్ మత్స్యకారుల చిరకాల స్వప్నం పులికాట్ పూడికతీత, అభివృద్ధి పనుల కోసం 142 కోట్లతో శంకుస్థాపన, 35 కోట్లతో సూళ్లూరుపేట కాలంగి నది కి బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి సూళ్లూరుపేట నియోజకవర్గం తడ మండలంలో పర్యటన సందర్భంగా ముందస్తు ఏర్పాట్లు లో భాగంగా ప్రాంగణాన్ని హెలిఫాడ్ ఏర్పాటు కోసం రాత్రనక పగలనక సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య మరియు గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు వరప్రసాద్ జిల్లా అధికార యంత్రాంగాలతో కలిసి రాత్రి పగలనకా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అపాచీ పరిశ్రమ సమీపంలో దాదాపు 300 ఎకరాల ఖాళీ స్థలంలో సీఎం సభా ప్రాంగణం తో పాటు ప్రత్యేక హెలిపాడ్ ను కూడా దగ్గరుండి ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని మంత్రులు ,ఎమ్మెల్యే లు కలెక్టర్ ,మరియు జిల్లా అధికార యంత్రాంగాలతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ , కార్యకర్తలు ,నాయకులతో సమాలోచనలు చేస్తూ సీఎం రాక కోసం వడివడిగా పనులు పూర్తి చేస్తున్నారు

## తుమ్మలపెంట రోడ్డులో గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది కార్యక్రమం నిరసన వ్యక్తం చేసిన మాలేపాటి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలోశనివారం సాయంత్రం తెలుగుదేశం, జనసేన పార్టీల ఆధ్వర్యంలో కావలి - తుమ్మలపెంట రోడ్డులో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు సమక్షంలో గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేదికార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇరు పార్టీ శ్రేణులు డౌన్ డౌన్ సీఎం రోడ్లు వేయలేని సీఎం దిగిపోవాలి చేతకాని ప్రభుత్వం గద్దె దిగాలి" అంటూ నినాదాలు చేశారు.పార్టీ నేతలు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం కనీసం రహదారులను నిర్మించలేని దిక్కుమాలిన పరిస్థితిలో ఉందని, కనీసం గోతులను కూడా పూడ్చలేని దుస్థితిలో ఈ చేతకాని ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని దుయ్యబట్టారు.
అనంతరం టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ, తుమ్మలపెంట రోడ్డు దుస్థితిపై గతంలో ఎన్నో మార్లు నిరసన వ్యక్తం చేసామని, ఇక్కడి శాసనసభ్యులకు ఒక్క దోచుకోవడం తప్ప మరొక ధ్యాసే లేదని విమర్శించారు.శనివారం టీడీపీ, జనసేన సంయుక్తంగా గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేదిఅనే కార్యక్రమాన్ని చేపట్టామని ఇప్పటికైనా ఈ రోడ్డుపై కాసింత కనికరంతో గుంతలు పోడ్చాలని కోరారు.ఈ రోడ్ల దుస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉందని, ప్రజలకి ఎవరు అభివృద్ధి చేస్తారు ఎవరు దోచుకుంటారో అర్థం అవుతుందని, రాబోయే రోజుల్లో ప్రజలే వైసీపీకి బుద్ధి చెప్పి తెలుగుదేశం, జనసేనల ఐక్య అభ్యర్ధులను గెలిపించుకొని రాష్ట్రంలో సుపరిపాలనకు స్వాగతం పలికెందుకు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేసిన టిడిపి, జనసేన శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# మాట తప్పే చంద్రబాబును ప్రజలు నమ్మవద్దు -ఎంపీ ఆదాల

**- చెప్పిన మాట నెరవేర్చేన వ్యక్తి సీఎం జగనన్న -ఎంపీ ఆదాల**

**-పొరపాటున చంద్రబాబు వస్తే 75 శాతం సంక్షేమ పథకాలు ఆగిపోతాయి -ఎంపీ ఆదాల**

**-రూరల్లో అరాచకాలను ఉక్కుపాదంతో తొక్కివేస్తా**

**-ప్రజలకు ప్రశాంత సుపరిపాలన అందిస్తా -ఎంపీ ఆదాల**

**-29వ డివిజన్లో అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ ఆదాల**

**-డివిజన్ అభివృద్ధికి మరో రెండు కోట్లు నిధులు మంజూరు -ఎంపీ ఆదాల**

**- రానున్న ఎన్నికల్లో జగనన్నకు అండగా తనకు మద్దతు ఇవ్వాలన్న ఎంపీ ఆదాల**



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చడంలో ప్రతిసారి మాట తప్పే చంద్రబాబును ప్రజల నమ్మవద్దని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాకుండా పొరపాటున చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే ప్రస్తుతం కొనసాగుతున్న ప్రజా సంక్షేమ పథకాలు 75% ఆగిపోవడం ఖాయమని ఈ విషయాన్ని ప్రజలు జాగ్రత్తగా ఆలోచించాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రధ్యేయంగా ప్రజా సంక్షేమ లక్ష్యంగా అనేక ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. అన్ని సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా మహిళల ఖాతాల్లో జమ చేసి మహిళా సాధికారతను సాధించిన ఘనత కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతున్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించి ఏ పథకం ప్రవేశపెట్టిన నేరుగా వారి అకౌంట్లోకి నగదు జమ చేసిన చరిత్ర ఇంతవరకు దేశంలో ఎక్కడా లేదని, అటువంటి గట్టి నిర్ణయాన్ని తీసుకున్న తొలి వ్యక్తి సీఎం జగనన్న అని ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అండగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న తనకు మద్దతుగా ప్రజలు నిలవాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. గడిచిన నాలుగు నెలల కాలంలో 29వ డివిజన్లో మూడుసార్లు పర్యటించండం జరిగిందని డివిజన్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికే కోటి 50 లక్షల రూపాయలతో రోడ్లను నిర్మించడం జరిగిందని, అదేవిధంగా మరో కోటి 58 లక్షల రూపాయల నిధులతో సైడ్ డ్రైన్స్ నిర్మాణాలను పూర్తి చేయడం జరిగిందని ఎంపీ ఆదాల వివరించారు. ఇంకా ఈ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని మరో రెండు కోట్ల రూపాయల నిధులను కూడా మంజూరు చేయడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలందరూ ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు కూడా గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి చెందాయన్న విషయాన్ని కూడా మహిళలు గుర్తించాలన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 29వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ లోని వెంకటరెడ్డి నగర్ లో 60 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి నిర్మాణ పనులకు శనివారం కొబ్బరికాయ కొట్టి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ శ్రీ ఆదాల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డీసీసీబీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, నగర మేయర్ పొట్లూరి స్రవంతి, సీనియర్ నాయకులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, సీహెచ్ హరిబాబు యాదవ్, స్థానిక కార్పొరేటర్ డాక్టర్ షేక్ సత్తార్ తదితరులు సభలో ప్రశంగించారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి, క్లస్టర్ అధ్యక్షులు టీవీయస్ కమల్, జిల్లా పార్టీ ఈసీ మెంబర్ సిహెచ్ సూరిబాబు, జె సి ఎస్ కన్వీనర్ కొండ సాయి రెడ్డి, నాయకులు హరిబాబు, పట్టాభిరామిరెడ్డి కడప ప్రభాకర్, జాకీర్, రంతుల్లా, ముజీబ్, అమర్,జాహిద్, అంజాద్ నిసార్, ఆనంద్ మేస్త్రి, హజరత్, షామీర్, పెంచలమ్మ, రమణయ్య, కంకర లక్ష్మి, శారద, జ్యోతి రెడ్డి, నాగరాజు, చంద్ర, డివిజన్ కార్యకర్తలు ప్రజలు తదితరులతోపాటు పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, లంక రామశివారెడ్డి, కార్పొరేటర్లు ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, బొబ్బుల శ్రీనివాస్ యాదవ్, మూలే విజయభాస్కర్ రెడ్డి, తాళ్లూరి అవినాష్, కూకాటి ప్రసాద్ రావు, కో ఆప్షన్స్ సభ్యులు నూనె మల్లికార్జున యాదవ్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి షేక్ రియాజ్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకీర్తి రవికుమార్, క్లస్టర్స్ అధ్యక్షులు బెజవాడ మేఘనాథ్ సింగ్, ముడియాల రామిరెడ్డి, పాతపాటి పుల్లారెడ్డి, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, డివిజన్ ఇన్చార్జీలు సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి, నీళ్ల సునీల్ యాదవ్, ఉడత మురళి యాదవ్, షేక్ నవాబ్ జాన్, రొంపిచర్ల సుబ్బారెడ్డి, పుల్లూరు చంద్రమౌళి, బోయిల్లా ఆదిరెడ్డి, అయిరెడ్డి సుబ్బారెడ్డి, దువ్వూరు గోపాల్ రెడ్డి, దేవి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఇస్మాయిల్ ఖాదరి, చెన్నారెడ్డి హరిచంద్రారెడ్డి, మల్లెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, కువ్వాకొల్లు బాబ్జి యాదవ్, తురక సూరిబాబు, నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, కొండేటి శివారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ స్వర్ణ జీవన్ ప్రసాద్, కొండేటి నరసింహా రావు, ఏ. వినోద్ కుమార్ రెడ్డి, మహిళా నాయకురాలు నందూరి హరిత రెడ్డి, మైపాడు అల్లాబక్షు, తలారి విటల్ బాబు, బి ప్రదీప్ రెడ్డి, షేక్ మహమ్మద్ వల్లి, రమణరాజు, హంషిద్ అలీ, వేమిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, ఓ మురళి రెడ్డి, కొండేటి రఘురాం రెడ్డి, టి శ్రీధర్ , నాయబ్ రసూల్, ఖాదర్ మస్తాన్, జగదీష్, అజీజ్, ఆరవ కామాక్షి, అశోక్ దాస్, సంధాని భాష, సతీష్, బండి వెంకట ప్రసాద్, జిమ్ వంశీ, తదితరులతోపాటు స్థానిక డివిజన్ నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు